www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

ధాన్యం పట్టేందుకు గోనె సంచులేవీ..

- ముమ్మరంగా నూర్పుళ్లు..
- కళ్లల్లోనే ధాన్యం..
- ఆర్‌బికెల్లో సంచుల కరువు..

గోనెసంచులు కొనుక్కుని ధాన్యం పడుతున్న రైతు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆరుకాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి రైతుకు ఆశించినట్టుగా ధర రావడం లేదు. ధర బాగున్నా ధాన్యం కొనుగోలు చేయకపోవడం మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై సంచుల కృత్రిమ కొరత సష్టించడం వంటి సాకులతో రైతులు నానాటికీ కుదేలవుతున్నారు. ప్రభుత్వాలు మాత్రం రైతు అభ్యున్నతకే కట్టుబడి ఉన్నామని ప్రకటనలు చేస్తున్నా ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

దాళ్వా సీజన్‌లో జిల్లాలోని 22 మండలాల్లో లక్షా 69 వేల 397 ఎకరాల్లో రైతులు వరి పంట వేశారు. ప్రకృతి అనుకూలించడంతో పాటు రైతు శ్రమకు తగ్గ ఫలితం దక్కడంతో ధాన్యం దిగుబడి సుమారు 50 నుండి 55 బస్తాల వరకు వచ్చింది. దీంతో కౌలు రైతులు సైతం వారు చేసిన అప్పులు తీరిపోయి పెట్టుబడులకి డబ్బులు మిగులు తాయి అనుకున్నారు. కానీ అలా జరగలేదు.

ఉమ్మడి జిల్లాలోని 22 మండలాల్లో సుమారు 7 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రాగా పౌరసరఫరాల శాఖ అధికారులు 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలోని 22 మండలాల్లో 455 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 377 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల శాఖ అధికారులు సిద్ధం అయ్యారు. మండపేట మండలం కేశవరం గ్రామం ఆర్‌బికెలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కోసం 34 లక్షల 40 వేల గోనె సంచులు అవసరం కాగా ఇప్పటివరకు 16 లక్షలు గోనె సంచులు మాత్రమే ఆర్‌బికెలకు పంపిణీ చేసి 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఆత్రేయపురం మండలంలో 4,600 ఎకరాల్లో వరి వేయగా ఇప్పటివరకు 1,050 ఎకరాలలో వరి యంత్రాలతో రైతులు నూర్పుడి చేసి ధాన్యాన్ని కళ్ళలోనే ఉంచారు. మండలంలోని 17 గ్రామాల్లో పంట పొలాలకు 4 లక్షల వరకు గోనె సంచులు అవసరం కాగా 60 వేల సంచులు మాత్రమే ఆర్‌బికెలకు వచ్చాయి. ఆర్‌బికెలకు వెళితే సంచులు లేవు బయట సంచులు కొనుక్కుని ధాన్యం పట్టి తీసుకురావాలంటూ వ్యవసాయ సహాయ అధికారులు రైతులకు చెబున్నారు. దీంతో చేసేదేమీ లేక రైతులు గోనె సంచులు బయట కొనుక్కొని ధాన్యం పట్టి ఆర్‌బికెలకు తరలిస్తున్నారు

నూక శాతం పేరుతో మిల్లర్లు దోచేస్తున్నారు

ఆర్‌బికెల ద్వారా రైతు పే స్లిప్ తీసుకుని రైస్ మిల్లుకు ధాన్యం పట్టుకెళితే మిసన్‌తో పరిశీలించి ధాన్యంలో నూక శాతం ఎక్కువగా ఉందంటూ బస్తాకు 4 కేజీల వరకు తగ్గించేస్తున్నారు. రైతులు ఈ బాధలు పడలేక దళారులకు అయిన కాడికి అమ్ముకుని సొమ్ములు చేసుకుని అప్పులు పాలవుతున్నారు.

ఆర్‌బికెల్లో సంచులు లేవు

మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి వేశాను. ప్రకతి అనుకూలించడంతో దాళ్వా సీజన్ బాగా దిగుబడి వచ్చింది. ఎకరానికి 50 నుంచి 58 బస్తాల వరకు పండింది. మాసూలు చేసి వారం రోజులు అవుతోంది. అంకంపాలెం ఆర్‌బికెలో కిలో సంచులు లేవంటున్నారు. ధాన్యం కళ్లాల్లోనే ఉంది

- చిట్టూరి సత్యనారాయణ, కౌలు రైతు, అంకంపాలెం.

సభలకు హాజరైన జనం, మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

వైసిపిని గద్దె దించడమే లక్ష్యం

ఉప్పాడ సభలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, యు.కొత్తపల్లి

రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేలా ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాకినాడ సెజ్ లో అప్పటి ప్రభుత్వం 10 వేల ఎకరాలను సేకరించి 15 ఏళ్లు దాటుతున్నా ఒక్క పరిశ్రమ కూడా తీసుకు రాలేదన్నారు. యజమానులు మారుతున్నారు తప్ప ఇక్కడి రైతాంగం పరిస్థితులు ఏమాత్రం మారలేదన్నారు. అరబిందో ఫార్మా కంపెనీ యాజమాన్యం ప్రతీ రైతుకి న్యాయం చేయాలన్నారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పిఠాపురంలో ఒక వైపు సముద్రపు తీరం, మరోవైపు పచ్చని పంట పొలాలు, సహజ వనరులు పుష్కలంగా ఉన్నా యువతకి ఏమాత్రం ఉపాధి అవకాశాలు లేవన్నారు. అభివద్ధి కుంటుపడిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన అంబేద్కర్ ఆశయాల ప్రకారం అన్ని వర్గాల ప్రజల అభివద్ధి కోసం కషి జరిగేలా పనిచేస్తామన్నారు. పదేళ్ల పాటు ఒక్క పదవి కూడా లేకపోయినా కష్టపడి పార్టీను నడుపుతున్నానన్నారు. యువత, ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్ల విలువైన కాలాన్ని వైసిపికి ఇస్తే స్థానికంగా హార్బర్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఉప్పాడలో హార్బర్ నిర్మాణం పూర్తయి ఉంటే 20 వేల కుటుంబాలకు చెందిన మత్స్యకారుల బోట్లను నిలుపుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా 30 శాతమే పూర్తయ్యాయన్నారు. నిర్మాణంపై నిర్లక్ష్యం కొనసాగుతుందన్నారు. కొన్నేళ్లుగా ఇక్కడ సుమారు 300 ఎకరాలు కోతకు గురైతే ఈ పాలకులు ఏం చేశారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సముద్రపు కోత నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలను చూపుతామని హామీ ఇచ్చారు. పిఠాపురాన్ని దేశమంతా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. వ్యవసాయం, ఉద్యానం, మత్స్య సంపద, పాడి పరిశ్రమ, చేనేత ఇలా అన్ని రంగాల అభివద్ధికి ఉమ్మడిగా పని చేస్తామని తెలిపారు. ఉప్పాడను బీచ్ కారిడార్‌గా అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టాలకు ప్రతినిధిగా మారి పని చేస్తానని హామీ ఇచ్చారు. రిలయన్స్, అరబిందో, ఒఎన్‌జిసి వంటి సంస్థల పైపులైను వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారుల కోసం నిలబడి పని చేస్తానన్నారు. మీ సమస్యలను

2లో..

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత

పాలనా అంశాలపై కలెక్టర్లతో సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో మంగళవారం పరిపాలనా అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను మే ఒకటో తేదీ నుంచి మరింత పెంచుతామని తెలిపారు. జిల్లాకు సంబంధించి ఈ ఏడాది 30 లక్షల పని దినాలు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 3.42 లక్షల మేర లక్ష్యాలను సాధించినట్టు తెలిపారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరాకుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎపిఇపిడిసిఎల్ టివిఎస్ఎన్.మూర్తి, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.బాల శంకరరావు, ఆర్ఎంసి ఎస్ఇ జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



టీషర్టు వేసుకుంటే రూ.1000

సజావుగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు అన్నారు. మంగళవారం మండలంలోని మెర్లపాలెం, వాడపల్లి, లొల్ల గ్రామాల్లో ఆయన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఆర్‌బికెల్లో గోనె సంచులు లేవంటున్నారని, బయట కొనుక్కుని ధాన్యం పట్టే దుస్థితి ఏర్పడిందని రైతులు ఆయనకు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మి, వ్యవసాయ సహాయ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి శిక్షణకు సువర్ణవేణి

ప్రజాశక్తి-కడియం

నూతనంగా సిబిఎస్‌సి సిలబస్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మైక్రోసాఫ్ట్ జన్ ఫోరమ్ ఆధ్వర్యాన బెంగళూరులో రెండు రోజులు జాతీయ స్థాయి శిక్షణా సమావేశాలు నిర్వహించారు. ఈ శిక్షణా సమావేశాలకు తూర్పు గోదావరి జిల్లా నుంచి కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని డాక్టర్ బూసి సువర్ణవేణి హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ముఖ్య వక్తలు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ నైపుణ్యాలను, నైతిక విలువలను ఎప్పటి కప్పుడు పెంపొందించు కోవాలని తెలియజేసినట్టు సువర్ణవేణి పేర్కొన్నారు. ఇందుకు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సిఇఒ ఆలీ సేఠ్ శ్రీధర్ వెంకట్ పాల్గొన్నట్టు సువర్ణవేణి తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణ గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ మరియు ప్రోగ్రాం అధికారి నాతి.బుజ్జి పరిశీలించారు. మస్తరు ప్రకారం వేతనదారుల వివరాలను, పని ప్రదేశాన్ని పరిశీలించి, కొలతల ప్రకారం పనులు చేసుకుని గరిష్ట వేతనాన్ని పొందేలా పనుల అంచనాలపై ఎప్పటికప్పుడు మేట్లకు అవగాహన కల్పించాలని సాంకేతిక సిబ్బందికి తెలిపారు. మంగళవారం జరిగిన పంట బోదుల పూడికతీత పనులలో 123 మంది వేతనదారులు హాజరయ్యారని ఎంపిడిఒ తెలిపారు. ఈ పరిశీలనలో ఉపాధి హామీ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఫిల్డ్ అసిస్టెంట్ మరియు వేతనదారులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణ గూడెం గ్రామంలో మంగళవారం తహశీల్దార్ మరియు కొవ్వూరు నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి కె.సావిత్రి, ఎంపిడిఒ నాతి బుజ్జి కలిసి సంయుక్తంగా స్వీప్ కార్యక్రమం నోడల్ అధికారులుగా ఓటర్లను చైతన్యవంతం చేయడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం మే 13 న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా, చక్కగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి వారి ఆద్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటూ విలువైనదే కాబట్టి ఏ ఒక్క ఓటరు కూడా తమ హక్కును నిరుపయోగం చేయకుండా తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొని, ఎలాంటి ప్రలోభాలకూ లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్ఒ, సచివాలయ సిబ్బంది, బిఎల్ఒలు మరియు ఓటర్లు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

చలివేంద్రలో 22వ రోజు మంగళవారం మజ్జిగదాతలు చాగల్లు మాజీ సర్పంచ్ గంద్రోతు కష్ణారావు జ్ఞాపకార్థం వారి కుమారులు డైరెక్టర్ వి వి.వినాయక్ సహకరించినట్లు తెలిపారు. చాగల్లు బస్టాండ్ వద్ద మరియు కాకతీయ కళ్యాణ మండపం వద్ద చాగల మండల మానవతా సేవా సంస్థ వారి ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సేవాస్తవ నిర్వాహకులు జుజ్జువరపు వెంకటకష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాలు దాతలు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

పొట్టిలంకలో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం పొట్టిలంక గ్రామంలో సచివాలయం - 2 పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్, డాక్టర్ జి.స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 411 మంది రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య శ్రీ కి ఇద్దరిని రిఫరల్ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ టి.లాస్య సింధు, డాక్టర్ ఎస్.జ్యోతి కుమారి, ఆప్తాల్మిక్ టెక్నిషియన్ ఆనంద్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తాతారావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంఘమిత్రకు బెస్ట్ స్కూల్ అవార్డు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయానికి లీడ్ ఇంటర్నేషనల్ సౌత్ జోన్ నుండి బెస్ట్ స్కూల్ అవార్డు కు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. లీడ్ శిక్ష అవార్డ్స్ కింద 15 మంది టీచర్స్ కు మంగళవారం సంఘమిత్ర స్కూల్ నందు లీడ్ ఇంటర్నేషనల్ నుండి వర్మ , నవీన్ చేతుల మీదుగా అవార్డు ప్రధాన చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నెక్కంటి వెంకటేష్, కెల్లా వంశీకష్ణ, ప్రధానోపాధ్యాయులు గిరి కుమార్ స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి పరీక్షల ఫలితాలు ఈ నెల 22న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.

చాగల్లు టెన్త్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం పలువురు అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఊనగట్ల జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన కుమారి నందిగం నిధి ప్రియ (575/600), ద్వితీయ స్థానంలో నిలిచిన చాగల్లు జెడ్‌పి హైస్కూల్ కు చెందిన చిన్నారి బొల్లా స్నేహ (574), తృతీయ స్థానంలో నిలిచిన మార్కొండపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన చిన్నారి డి. లక్ష్మీ ప్రియ (568) లను చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.సావిత్రి, ఎంఇఒ శ్రీ సుభాకర్ లు అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థినులను ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఊనగట్ల, చాగల్లు, మార్కొండపాడు జెడ్‌పి పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు. **కడియం** జెడ్‌పిఉన్నత పాఠశాలకు సంబంధించి 500 మార్కులు, ఆపైన సాధించిన 17 మంది విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ అధ్యక్షతన ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. తాండ్ర హేమ 578 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం, మరియు మండలం ప్రథమ స్థానం సాధించింది. జె. భాను ప్రకాష్ 565, కీర్తన 548, విజయలక్ష్మి 548, పాఠశాల ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎస్.లక్ష్మి ఉపాధ్యాయులు రఫీయుద్దీన్, తమ్మిరాజు, ప్రసాద్, హనుమంతరావు పుష్పకుమారి, పద్మ, సువర్ణవేణి, శరత్ తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం** పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 84 మంది విద్యార్థులు రాయగా 66మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 541 మార్కులతో కస్సే నాగ వెంకట పద్మ శ్రీ, 516 మార్కులతో గడుసుల శ్రీదేవి, 513 మార్కులతో బల్ల మోహిత, చిడిపి భార్గవి 503 మార్కులు సాధించారు.

నియోజకవర్గ స్థాయిలో ఫలితాలు సాధించిన కాటవరం శ్రీమహతి స్కూల్ విద్యార్థులతో యాజమాన్యం

కాటవరం శ్రీ మహతి ప్రభంజనం

కాటవరం మహతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కిచెందిన కొల్లి నాగసూర్య హర్ష 586, అత్తిలి వివి.ప్రణవీ స్ఫూర్తి 586, ఆర్.శ్రీరమ్య 586మార్కులు సాధించారు. 586మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించి రాజానగరం నియోజకవర్గంలో ప్రథమ స్థానం సాధించారని కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. 580మార్కులతో ఇద్దరు ఐ. ప్రత్యూష, జి. వర్షిణి ద్వితీయ స్థానం, ఎ. శశాంక్ 575, కె. శివ రామ కృష్ణ 575, బి. లక్ష్మీ చందన 575 మార్కులు సాధించారు. 570 మార్కుల పైన 11 మంది, 550 మార్కుల పైన 21మంది, 500 మార్కుల పైన 32 మంది విద్యార్థులు సాధించారని ఐఐటి అకడమిక్ డైరెక్టర్ ఎ.సత్యరాం ప్రసాద్ తెలిపారు. వీరిని అభినందించారు. మండల స్థాయిలో శ్రీ హర్ష వర్ధన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని యసశ్విని నాగ ప్రదీప్తి 588 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ కన్నబాబు తెలిపారు. **దేవరపల్లి** దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో 594, 591, 588, 585, 582 మార్కులతో కొయ్యల గూడెం డివిజన్ ఫస్ట్, దేవరపల్లి మండల ఫస్ట్ మరియు థర్డ్ వంటి విజయవంతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో భాష్యం స్కూల్ నుండి దేవరపల్లి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కడియం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఆదర్శ విద్యార్థికి 20వేలు చెక్కు బహుమతి

గోకవరం మండలంలోని కొత్తపల్లి ఆదర్శ ప్రైమరీ అండ్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఎమ్ సత్యనారాయణ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఆదర్శ విద్యా సంస్థలకు చైర్మన్ పి.కనకరాజు సెక్రటరీ నాగమణి పాల్గొని మండలంలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని సరయు కు రూ.20వేల చెక్ బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తదితరులుపాల్గొన్నారు.

కొత్తపల్లిలో విద్యార్థిని రూ.20వేల చెక్కు అందజేస్తున్న ఆదర్శ స్కూల్ చైర్మన్ కనకరాజు

వైసిపిని గద్దె దించడమే లక్ష్యం

(మొదటి పేజీ నుంచి)

దేశ నాయకులతో చర్చించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపుతానన్నారు. చేనేత కార్మికులను ఆదుకోవడంతోపాటు మత్స్యకారులకు ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచుతామన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా పథకంలో రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ ఇచ్చేలా పని చేస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న సూపర్ సిక్స్ పథకాల గురించి పవన్ కళ్యాణ్ వివరించారు. కాకినాడ పార్లమెంటు కూటమి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు.

ఆర్ట్స్ కళాశాల్లో ఆంగ్ల భాషా దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

ఆంగ్ల నాటక కర్త విలియం షేక్స్పియర్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఆంగ్లభాష శాఖ అధిపతి అయిన పి శ్రీశైల శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ ఆంగ్ల భాషాచార్యులు, మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కె.వి.శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రధాన ప్రసంగం చేశారు. ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, పద్య పఠనం, క్విజ్ వంటి అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. ముఖ్య అతిథిని ఆంగ్ల విభాగం తరపున సన్మానించారు. డాక్టర్ ఆకెళ్ళ రాజేశ్వరి ప్రార్థన, స్వాగతం తో ప్రారంభం అయిన కార్యక్రమం ఎం. శ్రీలక్ష్మి వందన సమర్పణ తో ముగిసింది. ఇతర ఇంగ్లిష్ భాషా అధ్యాపకులు నూజిళ్ళ శ్రీనివాస్, డాక్టర్ భవాని, డాక్టర్ ప్రసాద రావు, నీరజ, సుధేష్ణ, (విజయలక్ష్మి ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని తొక్కిరెడ్డిగూడెం, గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే రాష్ట్రం, దేశం అభివద్ధి చెందుతుందని సంక్షేమంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ట సతీష్ బాబు, మండల అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు,సుంకర సత్యనారాయణ, వేగివాడ నాగేశ్వరరావు, కౌలురి రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరత్నం సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

వెంకటరత్నం దంపతులకు సత్కారంత

ఉపాధ్యాయుడు కుంకట్ల వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని ఉండ్రాజవరం ఎంఇఒ సక్సేనా రాజు అన్నారు. వెంకటరత్నం తాడిపర్రు జివిఎస్ఆర్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరవ పదవీ విరమణ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభకు ఎంఇఒ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఇఒ-2 శారదా జ్యోత్స్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కుంకట్ల దంపతులను సన్మానించారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో 'జ్యోతుల' ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

శివరామపట్నం, మల్లవరం గ్రామాల్లో చైతన్య రథం పై కూటమి బలపరిచిన జగ్గంపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి , జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆలమూరు

చొప్పెల్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు (బుధవారం) 11కెవి ఫీడర్స్ ట్రీ కటింగ్ కారణంగా మూలస్థానం అగ్రహారం, చొప్పెల్ల, చెముడులంక, బడుగువానిలంక, గాంధీనగరం, మడికి గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగునని రామ చంద్రపురం విద్యుత్తు శాఖ ఈఈ వై.విజయానంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పలు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-చాగల్లు

ఎస్.ముప్పవరం, దారవరం కలవలపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటికీ టిడిపి, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ప్రజాగళం

మండపేట: నామినేషన్ అనంతరం తన తొలి ఎన్నికల ప్రచారంలో భాగంగా 'ప్రజాగళం కార్యక్రమాన్ని సెంటిమెంట్ ప్రకారం నియోజకవర్గానికి ఈశాన్య ప్రాంతమైన వెదురుపాక సావరం, వెదురుపాక, నదురుబాద, రాయవరం గ్రామాల్లో మంగళవారం ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంటావారిగూడెంలో 'మద్దిపాటి'

నల్లజర్ల : గంటవారి గూడెం లో మంగళవారం కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామ న్నారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

జేగురుపాడులో 'స్టాలిన్ '

కడియం : జేగురుపాడు గ్రామం దళిత వాడలో మహిళలు, యువకుల తో కలిసి మంగళవారం ప్రచారం గ్రామ సర్పంచ్ స్టాలిన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఆకులసుధాకర్, మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి వీరశివాజీ, తదితరులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

గోదావరిలో దిగి యువకుడు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక గోదావరి నదిలో స్నానానికి దిగిన యువకుడు మంగళవారం మృతి చెందాడు. అంగర ఎస్ఐ పరదేశి తెలిపిన వివరాలు ప్రకారం.. స్థానిక గోదావరి నదిలో 5గురు యువకులు స్నానానికి దిగారు. ప్రమాదవశాస్తు ఆ యువకుల్లో మండపేటకు చెందిన యండ్రు మురళీకృష్ణ(20) గోదావరిలో గల్లంతై మృతి చెందాడు. మృతుడు మురళీకృష్ణ మండపేట విజ్ఞాన్ కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువు తున్నాడు. యువకుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

క్వారీ గోతిలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని గౌరీపట్నం గ్రామ శివారు కొండగూడెం ప్రాంతంలోని రన్నింగ్‌లో లేని కోడూరీ క్వారీలో చేరిన నీటితో స్నానం చేస్తూ మృతి చెందాడు. కొండగూడెంకి చెందిన కుంచల వెంకటేష్(13) మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు మృతుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీహరిరావు తెలిపారు.

రూ.18 లక్షల విలువైన బంగారం చోరీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక కామిశెట్టి వారి వీధిలో నివసిస్తున్న కామిశెట్టి లక్ష్మి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి సుమారు రూ.18 లక్షల విలువ గల బంగారం చోరికి గురైనట్లు ఎస్ఐ మురుగనాదన్ మంగళవారం తెలిపారు. కామిశెట్టి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పలువురు అనుమానితులను విచారిస్తున్నట్లు తెలిపారు. కామిశెట్టి లక్ష్మి హెచ్‌ఎంగా స్థానిక కమల నెహ్రూ గర్ల్స్ హైస్కూల్లో పని చేస్తున్నారన్నారు.

ప్లాస్టిక్ వాడకం నివారించాలి

ప్రజాశక్తి - యానాం

ప్లాస్టిక్ వస్తువులను నియంత్రించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కెవివి సత్యనారాయణ అన్నారు. స్థానిక గిరియంపేట పెరున్ తలైవర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞానం వేదిక ఆధ్వర్యంలో హెచ్ఎం డి.త్రిమూర్తులు అధ్యక్షతన ధరిత్రీ దినోత్సవం దశ దిశా ఉత్సవాలలో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల తయారీలో ఎక్కువకాలం మన్నేందుకు రసాయనాలు వాడతారని అన్నారు. అందువల్ల వందల సంవత్సరాలు మట్టిలో కలవకుండా ఉండిపోతాయన్నారు. దాని వల్ల భూమి విషతుల్యం అవుతుందన్నారు. అందువల్ల నీరు ఇంకదని దానివల్ల మొక్కలు మొలవని పంటలు దిగుబడి తగ్గుతుందన్నారు. అందువల్ల ప్లాస్టిక్ నియంత్రణ జరగాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని దుర్గాలక్ష్మి ధరిత్రీ దినోత్సవంపై ఒక కవిత రాసి వినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో పార్టీలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని 6వ వార్డులో టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి కూటమి విజయానికి ప్రజలంతా పూర్తి సహకారన్ని అందించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్, గోల్తి సత్య నారాయణ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ పట్టణంలోని 31వ వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. స్థానికుడు, విద్యా వంతుడైన దొరబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ ప్రచారంలో రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి...విద్యలో రాణించి..

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించి ఉచిత విద్యా, వసతి సౌకర్యాలు కల్పిస్తున్న కెటిసి విద్యాసంస్థలోని విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగుర వేశారు. పేదరికాన్ని జయించి విద్యలో తామేమి తీసిపోమని నిరూపించారు. మట్టిలో మాణిక్యాలుగా నిరూపించుకున్నారు. కాకినాడకు సమీపంలోని బ్రహ్మనందపురం కెటిసి విద్యాసంస్థ ద్వారా ఈ ఏడాది 87 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 84 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో అత్యధికంగా వి. దినేష్ కుమార్ 552 మార్కులు, పి.మధుప్రియ 545, ఎస్.సుధీర్ 511 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కెటిసి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ చక్రవర్తి, ప్రిన్సిపల్ సౌమ్య సుమలత, అధ్యాపక సిబ్బంది మంగళవారం స్కూల్ ఆవరణలో జరిగిన అభినందన సభలో సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ సేవా భావంతో నడుస్తున్న తమ సంస్థలోని విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీపడి అత్యుత్తమ మార్కులు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. పేద విద్యార్థులకు కెటిసి విద్యా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. మంచి మార్పులు సాధించిన విద్యార్థులు వారి తల్లితండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

దాట్లకు ఎంఎల్ఎ అశోక్ మద్దతు

ప్రజాశక్తి - యానాం

టిడిపి ముమ్మిడివరం నియోజక వర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజుకు యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మద్దతు ప్రకటించారు. మంగళవారం నామినేషన్ వేసిన దాట్ల సుబ్బరాజుకు ర్యాలీలో పాల్గొని ఎంఎల్ఎ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను రాజకీయాలకు రాకముందు నుంచి సుబ్బరాజుతో సన్నిహితంగా ఉండేవాడినని, తను రాజకీయాల్లో ఉన్న లేకపోయినా తన మద్దతు ఎప్పుడూ ఆయనకు ఉంటుందన్నారు.

ఎంఎల్ఎ సతీమణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పెదపూడి

వైసిపి అనపర్తి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి మండలంలోని అచ్చుతాపరత్రాయం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు మెరుగ్గా అమలు జరగాలంటే వైసిపి మరోసారి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాట్ల నామినేషన్‌కు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ముమ్మిడివరం నియోజక వర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు తరలివెళ్లాయి. గాడిమొగ, కోరంగి పంచాయతీల నుంచి మత్స్యకారులు అధిక స్థాయిలో ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీని బిసి నాయకులు వాడ్రేవు వీరబాబు ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున యువకులు తరలివెళ్లారు.

నూకాలమ్మ ఆలయంలో దొరబాబు పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు మండలం కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, జడ్‌పిటిసి జి.సూరిబాబు, ఆలయ ఛైర్మన్ జి.వీరాస్వామి, మురళి, పళ్ళ గంగారావు, జోకా నానాజీ పాల్గొన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అనకాపల్లి
H.M.O.P. 128 / 2023

బిట్వీన్:
ధనాల చిన్న ... వాది (పిటిషనరు)
అండ్:
ధనాల భవాని ... ప్రతివాది (రెస్పాండెంట్)

ప్రతివాదికి దావా సమన్లు

ధనాల భవాని, భర్త ధనాల చిన్న, ఇంటి నెం. 4-27, పైడికొండ గ్రామం, తొండంగి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పైన పేర్కొనబడిన వాది (పిటిషనరు) మీ నుండి విడాకులు పొందుకునే నిమిత్తం మీ మీద పైన పేర్కొనబడిన న్యాయస్థానంలో దావాదాఖలు చేయగా, మీ హాజరు నిమిత్తం **తే: 03-07-2024దీ** నాటికి న్యాయస్థానం వారు వాయిదా వేసియున్నారు. కావున **తే: 03-07-2024 నాటి ఉదయం 10-30** గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీచే సరియైన భోగట్టా యివ్వబడిన వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుకావలెను. లేని యెడల పై వ్యాజ్యం మీ పరోక్షములో తీర్మానము జరుపబడునని తెలియజేయడమైనది.

కొమ్మిరెడ్డి నాగదేవి
న్యాయవాది, ప్లాట్‌నెం. 201,
పి.వి.ఆర్కేడ్, కూర్మన్నపాలెం,
విశాఖపట్నం. సెల్: 92466 59656

ఘనంగా మరిడమ్మ తీర్థం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో పునాతనమైన మరిడమ్మ తీర్థం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం భారీ మందు గుండు పేలుడు సామాగ్రితో మరియు గరగల నృత్యంతో తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. అమ్మవారిని టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వెలమాటి కాశి, వెంపాటి రాజు పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - జగ్గంపేట

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో లెనిన్ 154వ జయంతి వేడుక జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి న్యూడెమోక్రసీ పెద్దాపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి వి.చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కె.లక్ష్మి అధ్యక్షతన జరిఇన సభలో ఆయన మాట్లాడారు. 1870 సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన లెనిన్ మహాశయుడు జన్మించారని తెలిపారు. మార్క్స్, ఎంగెల్స్ రచనలు అలనాటి రష్యాలో బాగా ప్రచారం అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వి.శాంతి, రామిరెడ్డి, వి.మయూరి, బాపిరాజు, గంగాభవాని, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, మర్రిపూడి గ్రామ కాపురస్తులు **నీలం సూర్యనారాయణ గారి కుమారుడు నీలం సుబ్బారావు గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటు స్వార్జితపు ఆస్తి అయివుండి స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నారు. కానీ ఇటీవల మర్రిపూడి గ్రామానికి చెందిన నీలం అప్పయ్యమ్మ అనే ఆవిడ షెడ్యూలు ఆస్తికి సంబంధించి తప్పుడు దస్తావేజులు సృష్టించి అన్యాక్రాంతం చేసే ఉద్దేశ్యం కలిగియున్నారని నా క్లయింటుకు తెలియవచ్చినది. కావున షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపినను నష్టపోవుదురని, నా క్లయింటు హక్కులకు ఎటువంటి భంగము కలుగదని తెలియజేయడమైనది.

తదుపరి తప్పుడు దస్తావేజులు సృష్టించిన వారిపై మా క్లయింటు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుందురని తెలియచేయడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, బిక్కవోలు సబుడి, మర్రిపూడి గ్రామం, డోర్ నెం. 6-102 రులోని య. 0-02ట్లులో గల ఆర్.సి.సి. డాబా ఇంటి అందలి స్థలమునకు హద్దులు.
తూర్పు: రోడ్డు. **దక్షిణం:** వాసంశెట్టి శ్రీను గారి ఇల్లు.
పడమర: కొత్తెం రమణ గారి ఇల్లు. **ఉత్తరం:** రోడ్డు.

R.KAMESWARA RAO
K.SURYA PRABHA
Advocates, Peddapuram-533437
Kakinada District, A.P. Cell:9989536800

NOTICE
In the Court of the I Additional Civil Judge (Junior Division) Tadepalligudem
O.S. No. 2/2022

Between:
1. Gouthu Subbarao and another ***...Plaintiff***
AND
1. Gouthu Sri Shanshak and others ***...Defendant***

To:
3rd Defendant:
1. Maddala Sesha Padma Kumari, W/o. Srinivasa Chakravathi, D.No. 70-17A-14/2A, Sasikanth Nagar, Kakinada Urban, East Godavari District - 533003.

Please take notice that the above suit is filed by the plaintiff against the defendant. The matter is posted for the appearance of the above respondent on **dt. 24-06-2024 from 10.30 A.M.** onwards, on which day you may appear in person or through your advocate and file your objections/ pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem Advocates
Date: 22-04-24 Tadepalligudem

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 15/2024

Between:
Grandhi Malleswara Rao ***...Petitioner***
AND
1. Chekka Siva Sai Naresh, S/o. Now known to the petitioner, Hindu, Male, age 39 years, Business, R/o. Rajahmundry, E.G.Dist.,
2. Reddy Vara Prasad Reddy, S/o. Reddy Rangarao, Hindu, Male, age 35 years, R/o. D.No. 1-124, Santha Market Street, Tanuku Mandal, Velpur Village.
3. Imandi Anil Kumar, S/o. Venkata Ratnam, Hindu, Male, age 40 years, Business, R/o. D.No. 42-9-7, Narsipalli vari Street, Kothapeta, Rajahmundry.
4. Vakacharla Satya Rama Vara Prasad, S/o. Venkata Subbarao, Hindu, Male, age 34 years, Business, R/o. D.No. 9-11-1/a, Khaji vari Street, Rajahmundry.
5. The Official Receiver, Rajahmundry, E.G.Dist.,

...Respondents

పై గ్రంధములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-5-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

వాయిదా: 10-5-2024

ఎండి.ఎం.చిస్తి
రాజమండ్రి అడ్వకేటు, రాజమండ్రి
23-4-24 సెల్: 8317699518

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 100/2022

Between:
బోనగిరి నాగకుమార్ **-వాది**
మరియు
బలభద్రుని శ్రీనివాస్ **-ప్రతివాది**

బలభద్రుని శ్రీనివాస్, S/o. నాగ సుబ్రహ్మణ్య సత్యం, హిందు, వయస్సు 54 సం||లు, వ్యాపారం, డోర్ నెం. 28-2-19, నాయుళ్ళ గుడి దగ్గర, తర్వాణిపేట, మండపేట టౌన్, మండపేట మండలం, డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC.

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం **ది.** 16-05-2024వ తేదీకి పై కోర్టు వారి నందు వాయిదా ఉన్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 16-05-2024 వ తేదీన ఉదయం 10.30 గం||ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
ఆలమూరు **శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి**
ది.22-04-2024 అడ్వకేట్స్, అనపర్తి

గ్రామపంచాయతీ కార్యాలయం - పెనికేరు, ఆలమూరు మండలం

టెండరు నోటీసు

రి.క. నెం.03/2024 తేది.23-04-2024

ఆలమూరు మండలం, పెనికేరు గ్రామపంచాయితీకి గాను ఈ దిగువ తెల్పిన వివరములకు గాను ఈ దిగువ సంతకము చేయబడిన వారిచే గాని, వారిచే అధికారము ఇవ్వబడిన వారిచే గాని గ్రామపంచాయితీ కార్యాలయము నందు ది. 26-04-2024 తేది శుక్రవారం రోజున మధ్యాహ్నం గం|| 01.00 గం||ల వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే తేదీన మధ్యాహ్నం గం|| 03.00లకు హాజరైయున్న టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరుదార్లు ముందుగా టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు టెండరునకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు రూ.
1	2024-25 సం||నకు ప్రజారోగ్య పారిశుధ్య సామాన్లు సరఫరా చేయుటకు	రూ.100.00
2	2024-25 సం||నకు చేతి పంపు సామాన్లు విడిభాగములు, పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ సామాన్లు విడిభాగములు సరఫరా మరియు ఎలక్ట్రికల్ విడిభాగములు సరఫరా చేయుటకు	రూ.100.00
3	2024-25 సం||నకు స్టేషనరీ సప్లయి చేయుటకు గాను	రూ.100.00
4	01-04-2024 నుండి 31-03-2027 వరకు ప్రజారోగ్య పారిశుధ్య పనులు నిమిత్తం స్వీపరు సేవలు నిమిత్తం - 3 పోస్టులకు	రూ.100.00 ఒక్కొక్కరికి
5	01-04-2024 నుండి 31-03-2027 వరకు ట్యాంక్ వాచర్ కం కలెక్షన్ సర్వీసెస్-1 పోస్టునకు, పైపు మెకానిక్ సేవలు నిమిత్తం-1 పోస్టునకు, వీధి లైట్లు రిపేర్లు చేయుటకు-1 పోస్టునకు	రూ.100.00 ఒక్కొక్కరికి

షరా: *1. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. 2. గ్రామపంచాయితీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు జరుపబడును. 3. సదరు టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దుపరుచుటకు గాని గ్రామపంచాయితీకి పూర్తి అధికారము కలదు.*

సం/- **వనుం చిన్నావతి, సర్పంచ్**
గ్రామపంచాయతి, పెనికేరు

సం/- **జాజుల అయ్యన్న, పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, పెనికేరు

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌పి, 3వ బెటాలియన్ ఎఫ్‌ఎసి కమాండెంట్ ఎస్.సతీష్ కుమార్ సూచించారు. మంగళవారం మెడికవర్ యూనిట్ హాస్పిటల్లో బాల ఇఎన్‌టి ఆధ్వర్యంలో 3వ బెటాలియన్ సిబ్బందికి మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పనిచేసే సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం లేదన్నారు. అందుకోసమే ప్రతీ నెల సిబ్బందికి మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల్లో వైద్య సేవలందుకోవడం ద్వారా ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగానే తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులను సిబ్బందితోపాటు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.బాలకిరణ్, ఇఎన్‌టి డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సునీల్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.లక్ష్మీదేవి, లేడీ మెడికల్ ఆఫీసర్, బెటాలియన్ ఆఫీసర్స్ అడిషనల్ కమాండెంట్ ఇ.ఎన్.సాయిప్రసాద్, అడిషనల్ ఎస్‌పి ఎల్.అర్జున్, అసిస్టెంట్ కమాండెంట్లు సత్యనారాయణ, మురళీకుమార్, ఆర్‌ఐలు సురేష్‌బాబు, రవిశంకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

సూర్య విద్యాలయంలో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - అన్నవరం(తొండంగి)

తొండంగి మండలం పెరుమాళ్లపురంలో ఉన్న సూర్య విద్యాలయం విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం విజయం సాధించారు. మంగళవారం విద్యాలయం కరస్పాండెంట్ కోమాకుల సత్యమూర్తి మాట్లాడుతూ తమ విద్యాలయంలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అందుకే తమ విద్యార్థులు నూరు శాతం విజయం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కొత్తూరు నాగేశ్వరరావును, విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

సత్య దేవుని హుండీల ఆదాయం రూ.1.32 కోట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయంకు హుండీల ద్వారా రూ.1,32,78,743 ఆదాయం వచ్చిందని దేవస్థానం అకౌంట్స్ విభాగం పర్యవేక్షణ అధికారి అనకాపల్లి ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం దేవాలయంలోని హుండీలను ఇఒ కె.రామచంద్రమోహన్, ఛైర్మన్ ఐవి.రోహిత్ సమక్షంలో అధికారులు 27 రోజుల్లో వివిధ హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో కరెన్సీతో పాటుగా 25 గ్రాముల బంగారం, 180 గ్రాముల వెండి, వివిధ దేశాల చెందిన కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

మే 4న ప్రత్తిపాడు బార్ ఎన్నికలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు మే 4న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి మాదాల మంజూష తెలిపారు. మంగళవారం ఆమె ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రత్తిపాడు కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న 74 మంది న్యాయవాదులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. నామినేషన్ల ప్రక్రియ 23, 24, 25 తేదీల్లో జరగనుండగా, స్క్రూటినీ 26వ తేదీ ఉదయం అదే రోజు సాయంత్రం నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు. మే 4న ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఏపి బార్ కౌన్సిల్ ఆదేశాల ప్రకారం ప్రెసిడెంట్ అభ్యర్థికి 15 సంవత్సరాలు, వైస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ అభ్యర్థులకు 10 సంవత్సరాలు, జాయింట్ సెక్రెటరీ 8 సంవత్సరాలు, ట్రెజరర్, కల్చరల్ సెక్రటరీలకు 6 సంవత్సరాలు, ఇసి మెంబర్ కు 2 సంవత్సరాలు సీనియార్టీ ఉండాలన్నారు.

25న దవులూరి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఈనెల 25న వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు నామినేషన్ వేయనున్నారు. సామర్లకోట ప్రసన్న ఆంజనేయ నగర్‌లోని ఆయన గృహం నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరి పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయనతోపాటు, డమ్మీగా ఆయన సతీమణి చంద్రకళ నామినేషన్ వేస్తారు.

టిడిపి పట్టణ అధ్యక్షునిగా మూది

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణ టిడిపి అధ్యక్షుడిగా మూది నారాయణస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. న్యాయవాదిగా సేవలందిస్తూ నగర పంచాయతీ 14వ వార్డు కౌన్సిలర్‌గా రెండు పర్యాయాలు గెలుపొందారు. ఈ సందర్భంగా నారాయణ స్వామిని ఛైర్‌పర్సన్ అలమంద సత్యవతి, కౌన్సిలర్లు అలమంద చలమయ్య, బొదిరెడ్డి గోపి, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, యండగుండి నాగబాబు, రాయుడు చిన్న, టిడిపి కార్యకర్తలు అభినందించారు.

ఇంద్రపాలెంలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలం ఇంద్రపాలెం గ్రామంలో మంగళవారం టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యప్రభ నామినేషన్‌కు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వరపుల సత్యప్రభ నామినేషన్‌కు మండలం నుంచి టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పైల సాంబశివరావు, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఇతరులు ఉన్నారు.

గురుకుల విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని చొల్లంగిపేట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో 565 మార్కులు సాధించిన విద్యార్థిని గోవలంక గ్రామానికి చెరందిన కురాటి పూర్ణ షర్మిలను పలువురు అభినందించారు. స్థానిక ఎంపిటిసి సభ్యులు మోర్తా భీమా బాయి, కో - ఆప్షన్ సభ్యులు కురాటి శ్రీకృష్ణ, వైసిపి నాయకులు పెంకే అర్జున్, విద్యార్థిని తాతయ్య, నాన్నమ్మలు నరసింహమూర్తి, రాజమ్ములు విద్యార్థిని షర్మిలను అభినందించి సాలువాతో సత్కరించారు. ఉన్నత చదువుల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కురాటి వాసు, భాగ్యలక్ష్మి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఇతర సభ్యులు

వేసవిలో మంచినీరు అధికంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వేసవిలో డీహైడ్రేషన్ వలన సంభవించే అనేక అనారోగ్య పరిస్థితుల నుంచి కాపాడు కోవడానికి దాహం వేసినా వేయక పోయినా తరచూ ఎంతో కొంత పరిమాణంలో మంచినీరు తాగాలని ఫార్మాసిస్టు శ్రీవాణి సూచించారు. మంగళవారం బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వేసవి కాలంలో చమట రూపంలో శరీరం నుంచి చాలా నీరు బయటకు వెళుతుందన్నారు .ఈ నీటిని భర్తీ చేయకపోతే శరీరం వేడెక్కి విపరీతమైన అలసట, వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. జీర్ణక్రియ ప్రక్రియకు మంచినీరు తోడ్పడుతుందని అన్నారు. మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు కూడా తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, సి. శ్రీనివాసరావు, రాజా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఫార్మాసిస్టు శ్రీవాణి

ఓటు వినియోగంపై సెల్ఫీ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకుంటూ అన్న నినాదంతో ఓటర్లను చైతన్యవంతం చేసే దిశగా అధికారులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్(స్వీప్)లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఈ ప్రక్రియ చేపట్టారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇందుకు సంబంధించిన ప్రచారబోర్డును సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ప్రారంభించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లతోపాటు ఓటు హక్కు ఉన్నప్పటికీ ఓటు వేసేందుకు నిరాసక్తత కనబరిచే ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఈఓ చల్లన్నదొర, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్‌తోపాటు వివిధ విభాగాధిపతులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో- 2024

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో మంగళవారం ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2024 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ విభాగాలకు చెందిన 225 మంది విద్యార్థులు 55 బృందాలుగా పాల్గొని వారి వారి ప్రాజెక్టు అభివృద్ధిని,సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఇటువంటి ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేయడం ద్వారా వారి యొక్క మేధస్సు ఎంతగానో వికసిస్తుందన్నారు. కంప్యూటర్ విభాగపు అధిపతి డాక్టర్ అనిల్ కుమార్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగపు అధిపతి ఆర్.భీమారావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ రామారావు

ప్రజాశక్తి - సామర్లకోట

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎంసిసి)కన్వీనర్, మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు పిలుపునిచ్చారు.. బుధవారం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో, మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోలింగ్ శాతాన్ని పెంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన పోలింగ్ శాతాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివా సరావు, మున్సిపల్ ఎఎస్ఓ పెంకె శ్రీనివాసరావు, విఆర్ఓలు నల్లజర్ల మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సునీల్, వరుపుల

ప్రజాశక్తి - అన్నవరం

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో వైసిపి ఎన్నికల కార్యాలయాన్ని వైసిపి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మరిన్ని పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం వైసిపిలో చేరిన పలువురుకి వారు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.కుమార్ రాజా, నాయకులు సతీష్, అప్పారావు, చిన్న, వెంకన్న, రాము, బాబూరావు, రాజు, రాము పాల్గొన్నారు

జనరల్ బోగీలను పెంచాలి

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర ప్రభుత్వం రైళ్లకు జనరల్ బోగీల సంఖ్యను పెంపుదల చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. రైల్వే ప్రయాణికుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుందని, అయితే అందుకు తగిన విధంగా రైల్వే సేవలు ఉండటం లేదన్నారు. సామాన్య ప్రయాణికులు ప్రయాణించే జనరల్ బోగీల సంఖ్యను నానాటికీ తగ్గించడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న జనరల్ బోగీలకు అదనంగా మరో రెండు బోగీలను పెంపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రైమరీ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవం

ప్రజాశక్తి - కరప

అరట్లకట్ట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. తొలిత పాఠశాల విద్యార్థులకు సైన్స్ క్విజ్, స్పెషల్ బి పోటీలు నిర్వహించగా ఐదో తరగతి చదువుతున్న ఎస్.శివపార్వతి రెండు పోటీల్లోనే విజేతగా నిలిచింది. సైన్స్ ద్వితీయ బహుమతి ఎ.శ్రావ్య తృతీయ బహుమతి కె.రూప సాధించింది. వీరికి బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల హెచ్ఎం విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం టైం ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పి.సాయికుమార్, జి.నాగేశ్వరరావు, కిషోర్, శివప్రసాద్, డి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

టిడిపి రెబల్ అభ్యర్థిగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పెంకే శ్రీనివాస్‌బాబా తెలిపారు. మంగళవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం పదిగంటల నుంచి సర్పవరం రోడ్డులోని శుభానికేతన్ స్కూల్ నుంచి ర్యాలీగా బయలుదేరి కాకినాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తానని చెప్పారు. గత 15 ఏళ్ల కాలం నుంచి టిడిపి పక్షాన ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా తనను గుర్తించకపోవడంతో రెబల్‌గా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ములసా నాగేశ్వరరావు, ములసా బాబురావు, అడపా వీరభద్ర రావు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన టెన్త్ విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి పరీక్షల ఫలితాలు ఈ నెల 22న విడుదలయ్యాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

అమలాపురం ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదో తరగతి పరీక్షలలో అత్యధిక మా ర్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులను స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు ఘనంగా పిల్లలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఘనంగా సత్కరించారు. అల్లవరం మండలం ఓడలరేవు జెడ్పి ఉన్నత పాఠశాల చెందిన పినుపోటు ఎస్సేత,(595), కొత్తపేట మండలం చప్పిడి వారి పాలెం ఉన్నత పాఠశాలకు చెందిన నూక పెయ్యి నవనీత్(593), ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల చెందిన ఆకుల బిందు శరణ్య,(592), మండపేట మండలం ఏడిద జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మల్లేశ్వరపు శిరీష (591), మామిడి కుదురు మండలం మొగలికుదురు జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన బొంతు హర్షిత (590), మల్కిపురం మండలం కేశనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల కు చెందిన అడబాల సూర్య నాగదేవి కీర్తన (590), మామిడి కుదురు మండలం పెదపట్నం లంక జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన గిడుగు శ్రీరామ దుర్గ (590), అమలాపురం హైస్కూలుకు చెందిన ఎం.మౌర్య (561) సాధించారన్నారు. కార్యక్రమంలో డిఇఒ ఎం. కమల కుమారి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ విభాగం డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** టెన్త్ పరీక్షల్లో జిల్లా సాయిలో అత్యధిక మార్కులు సాధించిన పెదపట్నం లంక హైస్కూల్ కి చెందిన గిడుగు శ్రీరామ దుర్గ 590, మొగలి కుదురు హైస్కూల్ కి చెందిన బొంతు హర్షిత 590 మార్కులు సాధించినజిల్లా టాపర్ లు గా నిలిచారు.ఆ విద్యార్థులను కలెక్టర్ కార్యాలయములో కలెక్టర్ హిమాన్స్ శుక్ల, జిల్లా విద్యాశాఖ అధికారి కమల కుమారి అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్.లక్ష్మి నారాయణ, హెచ్ఎంలు కె.హరనాథ్, కళ్యాణ చక్రవర్తులను కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు. **పోలవరం** జి.మూలపొలం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 31మంది విద్యార్థులు పరీక్షకుహాజరు కాగా 31మంది విద్యార్థులు విజయం సాధించారని ప్రధానోపాధ్యాయులు కె.జనార్ధనరావు తెలిపారు. **మండపేట** పదో తరగతిలో రాష్ట్రంలో మూడవ స్థానం, జిల్లాలో మొదటి స్థానం పొందిన తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి కె.విద్యా మేఘన (597)ను ఎంఎల్ఏ తోట త్రిమూర్తులు విజయలక్ష్మి నగర్ లోని ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీసులో సత్కరించారు. వీరితోపాటు కె యశస్విని, (592, ఎం.మేఘన (590)లను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.లక్ష్మీనారా యణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** టెన్త్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గుబ్బల వర్షిని, వర్ధిని లను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, సతీమణి కమలారాణి అభినందించారు.కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుబ్బల మూర్తి కుమార్తెలు వర్షిని, వర్ధినిలు.

మామిడికుదురు మండలం పెదపట్నం హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని శ్రీరామ దుర్గ, తండ్రిని సత్కరించిన కలెక్టర్

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ అవగాహన ఉండాలని అమలాపురం వైద్య కళాశాల సూపరింటెండెంట్ ప్రొఫెసర్ పి.సుబ్బారావు విద్యార్థులకు సూచించారు. వార్షికోత్సవం ఘనంగా నిర్వహించామని హెచ్ఎం బి. చిరంజీవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇన్నోవేటివ్ అంశాలతో తమ హైస్కూల్ మండలంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి యు.రాఘవేంద్రరావు (ఆర్థోపెడిక్ పి.గన్నవరం) మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని మంచి భవిష్యత్తు గల విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఇఒ కె.హెలీనా, సిహెచ్.వీరభద్రానందం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కె.ఏనుగుపల్లి హైస్కూల్ వార్షికోత్సవం

వెంకన్నకు చక్రస్నానం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం చక్రస్నానం గౌతమి గోదావరి తీరాన ఘనంగా నిర్వహి ంచారు. తొలుత ఉదయం నుంచి స్వామివారికి మేలు కొలుపు, గోదావరి నుంచి తీర్థపు బిందె తెచ్చుట తదితర కార్యక్రమాలను పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఆలయ డిసి

ఎన్నికల నియమావళి అమలుకు సహకరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పిమాన్షు శుక్లా కోరారు. మంగళవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సాధారణ ఎన్నిక లు నిర్వహణలో పురోగతి అంశాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమం లో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, బిజెపి తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వ రరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున కాశీ లక్ష్మీ భవాని, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రవీణ్ కుమార్, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రత్నం కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ అంబేద్కర్ నగర్ కు చెందిన ఫెయిత్ హోమ్ చర్చి పాస్టర్ ఎన్.రత్నం ఇటీవల మృతి చెం దారు. పాస్టర్ రత్నం కుటుంబ సభ్యులను మంగళవారం అమలాపురం నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణా రావు పరామర్శించారు. పాస్టర్ రత్నం మృతి కుటుంబానికి, సంఘానికి తీరని లోటని రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు రమణారావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పరామర్శిస్తున్న రమణారావు

ఎంపీ అభ్యర్థి రాపాకకు ఘన స్వాగతం

ప్రజాశక్తి -మామిడికుదురు

అమలాపురం వైసిపి ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు నామినేషన్ వేచేందుకు మామిడి కుదురు మీదుగా నిర్వహిస్తున్న ర్యాలీకి పార్టీ శ్రేణులు మంగళవారం ఘన స్వాగతం పలికాయి. ప్రచార రథం లో రాపాక తో పాటు ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, బొంతు రాజేశ్వరరావులు ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో కటకం శెట్టి ఆదిత్య సూరిశెట్టి బాబీ, బొలిశెట్టి భగవాన్, ఎంపీటీసీ నయనాల సీతామహాలక్ష్మి, నయనాల కాశి, వలవల సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు

వీరన్న మాస్టారు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-మండపేట

అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, ఎందరో విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిన గుణ్ణం వీరన్న మాస్టారు సేవలు ప్రశంస నీయమని తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత, విద్యాదాత పోలిశెట్టి మల్లిబాబు ఆన్నారు. వీరన్న మాస్టారు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం స్కూల్లో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వీరన్న మాస్టారు మాట్లాడుతూ తన ఇన్నేళ్ల సర్వీస్ కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కతజ్ఞతలు తేలియజేసారు. అనంతరం వీరన్న మాస్టారు దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, పలు ప్రయివేటు స్కూళ్ల అధినేతలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వీరన్న మాస్టారు దంపతులను సత్కరిస్తున్న పోలిశెట్టి మల్లిబాబు

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

నేటి సమాజంలో ఎక్కువ మంది పుస్తకాలు చదవటం మానేస్తూ, కేవలం వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో విహరించడం ద్వారా తాత్కాలిక వినోదం పొందుతున్నారు స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాల్లో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అసలైన విజ్ఞానం పుస్తకాల్లో దాగి ఉందన్న విషయా న్ని అందరూ గ్రహించాలన్నారు. పుస్తకం పఠనం అందరం అలవాటు చేసుకుందాం అన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మంగళవారం. మండలం మెర్లపాలెం నెంబర్ వన్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వాళ్లు ఎందరో ఉన్నారని అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా ఆయన సమకూర్చినటు వంటి తెలుగు, ఇంగ్లీష్, హిందీ కాపీ పుస్తకాలతో పాటు దేశ నాయకుల చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చింతా శ్యామ్ కుమార్, సిఆర్పి. జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ పరిశీలకునిగా దేశంశెట్టి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భీమనపల్లికి చెందిన టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ ను కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకునిగా టిడిపి అధిష్టానం నియమించింది. మంగళవారం ఆయన మాట్లాడుతూ తనకు టిడిపి అధిష్టానం అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిబాబు

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చిట్టిబాబు సమావేశం

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరంలో మంగళవారం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు స్వగృహములో నియోజకవర్గ వర్గ కార్యకర్తలతో సమావేశము నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపుతో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు ఈ నెల 25న నామినేషన్ వేస్తానని అభిమానులు శ్రేయోభిలాషులు తరలివచ్చి నామినేషన్ ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు వివిధ పార్టీల నుంచి జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎపి సిసి కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, నాలుగు మండలాల అధ్యక్షులు అప్పన శ్రీరామకష్ణ, నెల్లి వెంకటరమణ, రామశర్మ, గెడ్డంవెం కటేశ్వర రావు, డిసిసి కార్యదర్శి చిట్టూరి సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కమిటీకి విరాళం అందజేస్తున్న పాపారావు కుటుంబం

లక్ష్మీగణపతి ఆలయానికి రూ.5.80 లక్షల విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

ఆలమూరులో భక్తుల సహాయ సహకారాలతో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా ర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీమురళీకష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు, తనయుడు వంటిపల్లి మురళీకష్ణ, కుటుంబ సభ్యులు కలిసి రూ. 5.80 లక్షల భారీ విరాళాన్ని ఆలయ అభివద్ధికి వినియోగించాలని కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులను పాపారావు అభినందించారు. ఆలయ అభివద్ధికి తోడ్పాటునిచ్చిన పాపారావుని కమిటీ సభ్యులు, పెద్దలు ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధిలో తన వంతు సహకారం ఉంటుందని పాపారావు అన్నారు.

ఉడిమూడిలో వైసిపి అభ్యర్థి సూర్య ప్రకాష్ ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం ఉడుమూడి సుందరపల్లి గ్రామాల్లో మంగళవారం వైసిపి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి సుభాష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మంగళవారం విస్తత ప్రచారం నిర్వహించారు. మండలం లోని వెంకటాయపాలెం గ్రామ శివారు వీరేశ గుళ్ల కాలనీ, అన్నాయిపేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఐరన్ షాప్ గణేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెయ్యేరులో పొన్నాడ..

ప్రజాశక్తి-కాట్రేనికోన

ముమ్మిడివరం నియోజకవర్గం నుండి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పొన్నాడ సతీష్ కుమార్ మంగళవారం చెయ్యేరు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమం లో పితాని బాలకష్ణ, మండల కన్వీనర్ నల్ల నర్సింమూర్తి, చిట్టీరాజు, కమిడీ ప్రవీణ్ కుమార్, నడింపల్లి సూరిబాబు, కాశి బాలమునికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆనందరావుకు మద్దతుగా..

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

నడిపూడి గ్రామంలో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావుకు ఎమ్ఆర్పిఎస్, ఎంఎస్పి కార్యకర్తలు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లూటుకుర్తి చిన్న ఆధ్వర్యంలో మద్దతుగా మంగళవారం జరిగిన ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎస్పి లూటుకుర్తి చిన్న, మంద గద్దయ్య, వంగలపూడి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గిడ్డి నామినేషన్‌కు తరలిన నాయకులు

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ నామినేషన్ సందర్భంగా మండలం నుంచి మూడు పార్టీల శ్రేణులు అధికసంఖ్యలో పి.గన్నవరం తరలివెళ్లారు. మండలంలోని ప్రతిగ్రామంనుండి అధిక సంఖ్యలో కేడర్ తరలిరావడంతో ముక్తేశ్వర కూడలి కిక్కిరిసి పోయింది. అధిక సంఖ్యలో మోటార్ సైకిళ్ళు, కార్లలో కేడర్ అయినవిల్లి, నేదునూరు, ముక్కామల మీదుగా వెళ్లారు. ఈ కారణంగా సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

పట్టుబడిన నగదుతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

రూ.12.20 లక్షల నగదు పట్టివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట- పెద్దాపురం మెయిన్ రోడ్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో మంగళవారం ఒక వాహనంలో రూ.12.20 లక్షల నగదును సీజ్ చేసినట్లు ఆర్ఓ జె.సీతారామారావు తెలిపారు. సామర్లకోట మండలానికి చెందిన టి.మురళీకృష్ణ వాహనాన్ని తనిఖీ చేయగా రూ.12.20 లక్షల నగదు ఉందన్నారు. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె.ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో సీజ్ చేసి కాకినాడ ట్రెజరీలో జమ చేసినట్టు తెలిపారు.

తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

రూ.2.58 కోట్ల ఆభరణాల స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

కడియం మండలంలోని పొట్టిలంక గ్రామం జాతీయ రహదారిలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద భారీ స్థాయిలో బంగారం, వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి. వీటిని మంగళవారం తనిఖీ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. దీనికి సంబంధించి కడియం సిఐ బి.తులసీధర్ వెల్లడించారు. విజయవాడ నుంచి రాజమహేంద్రవరం సీక్వెల్ లాజిస్టిక్ సంస్థకు చెందిన వాహనంలో సుమారు రూ.2.58 కోట్ల విలువైన, 3.347 కిలోల బంగారం, 1.209 కిలోల వెండి ఆభరణాలను తరలిస్తుండగా కడియం తహశీల్దారు రమాదేవి, వివిధ శాఖ అధికారులు ఆధ్వర్యంలో చేస్తున్న తనిఖీల్లో పట్టుకున్నట్లు వెల్లడించారు. వీటిని ట్రెజరీకి తరలిస్తున్నట్టు తెలిపారు.

నగరాభివృద్ధిపై చర్చకు సిద్ధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమండ్రి నగరావృద్ధిపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, టిడిపి వారు తమతో చర్చకు సిద్ధమా అని వైసిపి సీనియర్ నేత, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము మాత్రమే నగరాన్ని ఎక్కువగా అభివద్ధి చేశామని చెప్పుకుంటున్న టిడిపి దీనిపై బహిరంగ చర్చకు రావాలని సూచించారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు టిడిపి నాయకులు నగర అభివద్ధిపై అసత్యాలు మాట్లాడుతున్నారని రౌతు ఆక్షేపించారు. నగరంలో జరిగిన అభివద్ధికి ఎంపీ భరత్‌రామ్ చేసిన కృషి ప్రజలందరి అభిమానం పొందిందని తెలిపారు. టిడిపి హయాంలో దుర్గంధ భూయిష్టమైన కంబాల చెరువు పార్కను ఎంపీ భరత్ రామ్ దానిని పరిశుభ్రమైన సుందర నందన వనంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, లాలా చెరువులోని గ్లోగార్డెన్ ఇలా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చక్కటి ఆహార కేంద్రాలకు, విజ్ఞాన వినోద, పర్యాటక సంతోషాలకు వేదికగా పురోగమిస్తుంటే వీటిపై టిడిపి వక్ర భాష్యాలు చెపుతూ ప్రజలను తప్పు దారి పుట్టిస్తున్నారని ఆక్షేపించారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన సీఎం జగన్ రోడ్ షో చూడ్డానికి ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా అసంఖ్యాకంగా తరలి వచ్చారంటే అందుకు కారణం పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఉన్న కతజ్ఞతే కారణమని రౌతు గుర్తు చేశారు. పాలిక శ్రీనివాస్ మాట్లాడుతూ భరత్ ఎంఎల్‌ఎగా అధిక మెజారిటీతో గెలుస్తారన్నారు. ఈ సమావేశంలో నందెపు శ్రీనివాస్, వాకచర్ల కృష్ణ, నీలం గణపతి, కురుమిల్లి శాంతి స్వరూప్, రొక్కం త్రినాథ్, కొమ్మోజు దుర్గారావు, సురేష్ పాల్గొన్నారు.

టిడిపి నేతలతో పవన్ కల్యాణ్ భేటీ

ప్రజాశక్తి - గొల్లప్రోలు (పిఠాపురం)

జనసేన పార్టీ అధినేత, పిఠాపురం అభ్యర్థి పవన్ కళ్యాణ్ మండలంలోని చేబ్రోలులోని తన నివాసంలో టిడిపి ఎస్‌సి నాయకులతో మంగళవారం సమాశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తన దగ్గర బలంగా పోరాడే ఎస్‌సి నాయకుల కంటే, బలమైన ఎస్‌సి ఇంటలెక్చువల్ నాయకులు ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరు తీసేసి జగన్ విదేశీ విద్యా పథకం అని పేరు మార్చిందన్నారు. తాను అంబేద్కర్ భావజాలం అర్థం చేసుకున్న వాడినన్నారు. అన్ని వర్గాలకూ సమాన న్యాయం జరగాలని కోరుకునే వ్యక్తినన్నారు. ఎస్‌సిల గౌరవాన్ని ఏ రోజు కూడా తగ్గించే ప్రయత్నం చేయనన్నారు. దళితుల అభివృద్ధి, అభ్యున్నతి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, నాయకులు గిరీష్, మడికి ప్రసాద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

దళిత నాయకులతో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

సంక్షేమ పథకాల్లో వైసిపి అగ్రగామి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో తమ ప్రభుత్వం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని మంత్రి, వైసిపి రూరల్ ఎంఎల్‌ఎ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. స్థానిక 17వ డివిజన్లో చీకురుమిల్లి చిన్న ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు సమద్ధిగా అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలన్నా సిఎం వైఎస్.జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో వైఎస్ జగన్ అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రతి కుటుంబానికీ జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని తెలిపారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాభివద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. గత పాలకులు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి మాటలు చెప్పకుండానే చేతల రూపంలో ప్రజల అవసరాలు తీర్చారని పేర్కొన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. ప్రజల ఆదరణ ఉన్నంతవరకు జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్నారు. 2019లో చంద్రబాబును తిరస్కరించిన ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మింది నాగేంద్ర, నక్కా రాజుబాబు, అనసూరి పద్మలత, రాజమౌళి, అంగాడ సత్యప్రియ, నెల్లి సర్వేశ్వరరావు, దుంపా చంద్రరెడ్డి, దేశెట్టి హరిప్రసాద్ బాబ్జీ రెడ్డి, డాక్టర్ బాబ్జీ, పడమట కామరాజు, ప్రసాద్, బిల్డర్ చిన్నా, చొల్లంగి సప్తగిరి, దేవా, కుడిపూడి గిరి, చాప రాజా, దమ్ము ప్రసాద్, ఓదూరి రామకృష్ణ, కోదమల ప్రకాష్, కొల్లి దీపు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో ఆదిరెడ్డి వాసు ప్రచారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పేదలను ధనికులుగా చేయడమే తమ కూటమి ప్రధాన అజెండాగా పెట్టుకుందని టిడిపి రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో స్థానిక నాయకులు కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, అజ్జరపు రమేష్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ జనసందోహంతో బయలుదేరి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎంఎల్‌ఎగా, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురందేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. మరోమారు వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రజలకు మనశ్శాంతి ఉండదన్నారు. పరోక్ష మార్గంలో దోచుకో... దాచుకో నినాదంతో పాలన సాగించిన జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రత్యక్ష దోపిడీకి పూనుకుంటారన్నారు. ప్రజా సంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తమ కూటమితోనే సాధ్యమన్నారు. రాజమండ్రి నగరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడాకారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసిపి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

41, 14 వార్డుల్లో ఎంపీ భరత్ ప్రచారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమండ్రి అభివద్ధి దిశగా పరుగులు పెడుతోందని, నిరంతరాయంగా అభివద్ధి కొనసాగాలని రాజమండ్రి ఎంపీ, వైసిపి సిటీ ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని 41, 14 వార్డుల్లో 'గడప గడపకూ..' కార్యక్రమాన్ని ఎంపీ భరత్ నిర్వహించారు. ఆ వార్డుల్లోని పార్టీ నేతలు, ఇన్‌ఛార్జులు వార్డు పెద్దలు, యువతతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. మహిళలు హారతులతో ఎంపీకి స్వాగతం పలికారు. వృద్ధుల వద్దకు ఎంపీ వెళ్ళి నమస్కరించి దీవెనలు తీసుకున్నారు. పెన్షన్ అందుతోందా, మందులు సక్రమంగా వేసుకుంటున్నారా లేదా అని ప్రశ్నించారు. నగరంలో ఎంపీగా చేసిన అభివద్ధి పనులను వార్డు ప్రజలకు ఎంపీ వివరించారు. చేసిన అభివద్ధి పనుల వివరాలను తెలియజేస్తూ ఫొటోలతో సహా ముద్రించిన కరపత్రాలను ఎంపీ భరత్ అందజేసి మద్దతు కోరారు. ఎంఎల్‌ఎగా గెలిచిన తరువాత రాజమండ్రి నగరాన్ని మరింత అభివద్ధి చేస్తానని, విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్నదే తన ప్రధాన సంకల్పం అన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయమని కోరారు. అభివద్ధి నిరంతరాయంగా కొనసాగాలే మీ అందరి ఆశీస్సులు, మద్దతు ఇచ్చి ఎంఎల్‌ఎగా గెలిపించాల్సిందిగా భరత్ కోరారు. గత ఎన్నికల్లో మాదిరిగా మోసపోయి సిటీ ఎమ్మెల్యే ఎన్నికలలో పొరపాటు చేస్తే అభివద్ధి తిరోగమన దిశగా పయనిస్తుందన్నారు. ఓటును సద్వినియోగం చేసుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి 'అభివృద్ధి'కి ఓటు వేయమని ఎంపీ భరత్ కోరారు.

మామిడికుదురులో మొబైల్ మజ్జిగ చలివేంద్రం

39 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-మామిడికుదురు

మగటపల్లి గ్రామానికి చెందిన 39 మంది వాలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి చేసేందుకు తామంతా ఎంఎల్‌ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యా రావుకు, పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద రావుకు ప్రచారం చేస్తామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పట్ల అనుచితంగా మాట్లాడుతున్నారని వారి మాటలు తమను మనోవేదనకు గురి చేశాయన్నారు. ఇప్పటికే గోగన్నమఠానికి చెందిన 27 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వైసిపి మద్దతుదారులకు తాము ఇంటింటి ప్రచారం నిర్వనిర్వహిస్తామన్నారు.

గోకవరంలో బేటీ బచావో..

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం, కామరాజుపేట గ్రామాల్లో జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జె.ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ కిషోర బాలికలకు బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, ఫోక్స్, లింగ వివక్ష రహిత ఆదరణపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ పి.వరలక్ష్మి, హెచ్‌ఎం ఈశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ చంద్రమ్మ, రంజిని పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు పనులని సోమవారం రాత్రి జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్ కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పిఒ, ఒపిఒ, ఇతర అత్యవసర సేవలు అందించే అధికారులు, సిబ్బంది ఓటింగ్ చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జెసి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఐ.సాయి బాబా, సహాయ రిటర్నింగ్ అధికారులు వైవికె.అప్పారావు, బి.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మామిడి కుదురులో మొబైల్ మజ్జిగ చలివేంద్రం

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -మామిడికుదురు

వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు మొబైల్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు పెదపట్నం లంక షకీనా ఫెయిత్ హోమ్ నిర్వాహకులు ఇంటి రాజేష్ బాబు తెలిపారు. మామిడికుదురులో షకీనా ఫెయిత్ హోమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటేష్ మంగళవారం ప్రారంభించారు. వేసవి సీజన్ ముగించే వరకు పాశర్లపూడి, మామిడికుదురు ప్రధాన సెంటర్లలో ఈ మజ్జిగ చలివేంద్రం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షకీనా ఫెయిత్ హోమ్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దల నోట... ఓటు మాట

- అవినీతిని సూటిగా ప్రశ్నించే ధైర్యం, సమయం లేనప్పుడు చాటుగానైనా శిక్షించు : అంబేద్కర్
- బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది : అబ్రహాం లింకన్
- ఓటు వేయకపోవడమంటే లొంగి పోవడమే : ఎల్లిసన్
- ఓటు వేయకపోతే నువ్వు లెక్కలోకి రావు : పెలోసి
- మార్పు కోరుకుంటే సరిపోదు... ఓటు వేసి మార్పు చూడాలి : టేలర్ స్విఫ్ట్
- మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు తెలివిగా సిద్ధమైతే తప్ప
- ప్రజాస్వామ్యం విజయం సాధించదు : రూజ్‌వెల్ట్

సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి

అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సామాజిక మాధ్యమల్లో ప్రచారానికి రాజకీయ పార్టీలు, పోటీలో నిలిచే అభ్యర్థులు తప్పని సరిగా జిల్లా మీడియా సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఆ క్రమంలో పోటీలో నిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలను చిత్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని, మార్గదర్శకాలను అనుసరించి కచ్చితంగా ముందస్తు అనుమతి మేరకు వాటిని ప్రచారం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వీడియో వాహనాలతో ప్రచారం చెసే విధానంలో ప్రదర్శిస్తున్న వీడియో క్లిప్స్ కోసం ముందస్తు అనుమతి పొందడంతో పాటు ఆయా వివరాలూ కూడా వీడియోలో చూపాల్సి ఉంటుందన్నారు. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో, సినిమా థియేటర్లు, లోకల్ ఛానెల్స్, శాటిలైట్ ఛానళ్లు తదితర విభాగాల్లో ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే వాటిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తామన్నారు.

సామాజిక మాధ్యమాల్లో, ప్రతికల్లో వస్తున్న అనుకూల వార్తల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు ఆయా కథనాలు పై సంబంధిత అభ్యర్థుల ఈమెయిల్ ఐడి కి, ఫోన్ లకు వ్యక్తిగతం గా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. వాటిపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే నామినేషన్‌లు దాఖలు చేసే క్రమంలో వాటిపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు, అయినా కొందరు ముందస్తు అనుమతి పొందడం లేదని, అటువంటి వారిపై ఉల్లంఘన నోటీసులని సంబంధిత రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకుంటామన్నారు.

వైసిపి బోణీ కొట్టేనా..?

- రెండు మున్సిపాలిటీలున్న ఏకైక నియోజకవర్గం
- పెద్దాపురంలో 15 ధపాలు ఎన్నికలు
- చెరో ఆరుసార్లు కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీ గెలుపు

ప్రజాశక్తి-సామర్లకోట

రెండు మున్సిపాలిటీలు ఉన్న ఏకైక నియోజకవర్గం పెద్దాపురం. మెట్ట, ఏలేరు, గోదావరి డెల్టా ప్రాంతాలు కలిగిన ఈ నియోజకవర్గం అనేక ప్రత్యేకతలను కలిగి ఉంది. వ్యవసాయం విషయంలో ఇక్కడ ప్రధాన పంటలుగా వరి, దుంప సాగులున్నాయి. మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో విలీనమై ఉన్న ఈ నియోజక వర్గం 1952 వరకూ కొనసాగింది. రాష్ట్రంలోనే మరెక్కడా లేని విధంగా పెద్దాపురం నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు, రెండు మండలాలున్నాయి. 1952లో పెద్దాపురం, 1955లో సామర్లకోట మున్సిపాలిటీలుగా ఏర్పడ్డాయి. 1962 వరకూ రెండు పట్టణాలు వేర్వేరుగా ఉండగా 1967లో ఒకే నియోజకవర్గం పరిధిలోకి వీటిని తెచ్చారు. అప్పటి పెద్దాపురం నియోజకవర్గంగా కొనసాగుతోంది. నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలుగాక పెద్దాపురం మండలంలో 21 గ్రామాలు, మున్సిపాల్టీలో 29వార్డులు, సామర్లకోటలో 18 గ్రామాలు, మున్సిపాల్టీలో 31 వార్డులు ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం 41 గ్రామాలున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన తదుపరి సంపర నియోజకవర్గంలో వున్న సామర్లకోట మండల పరిధిలో 8 గ్రామాలు పెద్దాపురం నియోజకవర్గంలోకి చేరాయి. ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల్లో టిడిపి ఆరుసార్లు, కాంగ్రెస్ పార్టీ ఆరు సార్లు, సిపిఐ రెండు సార్లు, ప్రజారాజ్యం పార్టీ ఒక్కసారి విజయం సాధించింది. వైసిపి గత రెండు ఎన్నికల్లోనూ పోటీ చేసినా ఇక్కడ ఓటమిని చవిచూసింది. ఈసారైనా పెద్దాపురం నియోజకవర్గంలో ఖాతా తెరుస్తుందా లేదా అని నియోజకవర్గ ప్రజలు చూసున్నారు.

స్థానిక నినాదం తెరపైకి :

1989సంవత్సరం వరకూ ఎంఎల్ఎగా రెండు దఫాలు నెగ్గిన స్థానికులైన బలుసు రామారావు తరువాత ఇప్పటి వరకూ పనిచేసిన ఎంఎల్ఎలు అంతా స్థానికేతరులే. అయితే ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీలో మూడోసారి కొనసాగుతున్న సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అమలాపురం నుంచి వచ్చి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ వైసిపి అభ్యర్థిగా స్థానికుడైన దవులూరి దొరబాబుకు పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక నినాదంతో ఓటర్లను ప్రభావితం చేసేందుకు పావులు కదుపుతున్నారు.



పోటీ హోరాహోరీ

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, వైసిపి మధ్య పోటీ హోరా హోరీ గా ఉంది. మాజీ ఉప ముఖ్యమంత్రి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కూటమి బలపర్చిన టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వైసిపి తరుపున హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, పెద్దాపురం వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు పోటీలో ఉన్నారు. రెండుసార్లు విజయం సాధించిన సిట్టింగ్ ఎంఎల్ఎ చినరాజప్ప హాట్రిక్ కోసం కష్టపడుతున్నారు. నాలుగు సార్లు ఎంఎల్ఎ టిక్కెట్ కోసం ప్రయత్నించి విఫలమై నేడు వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన దొరబాబు గెలుపుకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వరుసగా మూడో సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల దొరబాబు ఎన్నికల రంగంలోకి దిగడానికి సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు పార్టీ ప్రకటన కూడా చేపట్టిన విషయం పాతకులకు విదిథమే. ఈ ఉత్కంఠ పోరులో విజయం ఎవరిని వరిస్తుందో జూన్ 4న తేలనుంది.

ఇప్పటి వరకూ గెలుపొందిన ఎంఎల్ఎలు

పెద్దాపురం నియోజకవర్గంలో 1952లో ఎమ్మెల్యే ఎన్నికలు ప్రారంభమాయ్యాయి. మొట్టమొదటి ఎన్నికల్లో సీపీఐ పార్టీ అభ్యర్థి దుర్వాసుల వెంకట సుబ్బారావు పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట రామస్వామి విజయం సాధించారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకూ గెలుపొందిన ఎమ్మెల్యే లు వివరాలిలా ఉన్నాయి.

1952 – 55 : తోట రామస్వామి (కాంగ్రెస్)
1955 –57 : దుర్వాసుల వెంకట సుబ్బారావు (సీపీఐ)
1957 – 62 : ప్రత్యేకాధికారి పాలన
1962 – 67 : పంతం పద్మనాభం (కాంగ్రెస్)
1967 – 71 : ఉండవల్లి నారాయణ మూర్తి (సీపీఐ)
1972 – 77 : కొండపల్లి కష్ణమూర్తి (కాంగ్రెస్)
1978 – 83 : ఉండవల్లి నారాయణ మూర్తి (కాంగ్రెస్)
1983 – 85 : బలుసు రామారావు (తెలుగుదేశం)
1985 – 89 : బలుసు రామారావు (తెలుగుదేశం)
1989 – 94 : పంతం పద్మనాభం (కాంగ్రెస్)
1994 – 99 : బొడ్డు భాస్కర రామారావు (తెలుగుదేశం)
1999 – 2004 : బొడ్డు భాస్కర రామారావు
2004 – 09 : తోట గోపాలకృష్ణ (కాంగ్రెస్)
2009 – 14 : పంతం గాంధీమోహన్ (ప్రజారాజ్యం)
2014 – 19 : నిమ్మకాయల చిన రాజప్ప (తెలుగుదేశం)
2019 – 2024 : నిమ్మకాయల చిన రాజప్ప (తెలుగుదేశం)

టిడిపి తీర్థం పుచ్చుకున్న గబ్బర్ సింగ్

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని పల్లంకుర్రు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు భూపతిరాజు శివకుమార్ వర్మ(గబ్బర్ సింగ్) మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో అనుచరులతో కలిసి ఆయన టిడిపిలో చేరారు. సుబ్బరాజు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి విజయానికి శక్తి వంచన లేకుండా కషి చేస్తానని, బుచ్చిబాబును భారీ మెజారిటీతో గెలిపిస్తానని గబ్బర్‌సింగ్ తెలియజేశారు. గబ్బర్‌సింగ్ చేరికతో పల్లంకుర్రులో టిడిపి మరింత బలోపేతం అవుతుందని సుబ్బరాజు అన్నారు. సుమారు 50 మంది టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, టిడిపి మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు నాగిడి నాగేశ్వరావు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, మంతెన విజయరామరాజు, పల్లంకుర్రు బాబు, రంబాల రమేష్, ఇసుకపట్ల రాంబాబు, జనిపల్లి సోమన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవింద్ ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. మంగళవారం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి మౌళి, వార్డు మెంబర్లు రెడ్డి ముసలయ్య, కాకి ముసలయ్యలతోపాటు, వారి అనుచరులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

టిడిపిలో చేరిన ఎంఆర్‌పిఎస్ యూత్

ఆత్రేయపురం : మండలం లోని పేరవరం గ్రామానికి చెందిన సుమారు 40మందికి పైగా ఎంఆర్‌పిఎస్ యూత్, కాపు సామాజిక వర్గానికి చెందిన మరికొందరు మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనలో ప్రజలు విసిగివేశారన్నారు.

వడ్లమూరుకు చెందిన పలువురు టిడిపిలో చేరిక

మండపేట : కపిలేశ్వరపురం మండలం, వడ్లమూరు గ్రామానికి చెందిన పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండపేటలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో చిక్కాల గోపి, సాదే హరిబాబు, కొంతం సత్యనారాయణ, బైరి సూరిబాబు, ఇల్లూరి వివి.సత్యనారాయణ, మట్టపర్తి మణికంఠ, అంగర వెంకటరమణ, అంబటి దుర్గాప్రసాద్, విస్సాకోటి బుజ్జిబాబు, దాసరి సాయిరామ్ టిడిపిలో చేరినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జరపు కామరాజు, పుట్టా వెంకన్నబాబు, వసాది శ్రీను, కొల్లి శివరామ్, తదితర్లు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో నామినేషన్ల జోరు

కాంగ్రెస్ అభ్యర్థి శివగణేష్ నామినేషన్ దాఖలు

జగ్గంపేట : జగ్గంపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మరోతి శివగణేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయన స్థానిక రావులమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ పత్రంపై సంతకం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాసరావుకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి బాబు, నక్క సత్తిబాబు, చంద్రమౌళి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు. బిఎస్‌పి తరుపున జుత్తుక నాగేశ్వరావు, స్వతంత్ర అభ్యర్థులుగా పాఠంశెట్టి సూర్యచంద్ర, పాఠంశెట్టి శ్రీదేవి, వైసిపి అభ్యర్థులుగా తోట నరసింహం, తోట వాణి నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు.



ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందిస్తున్న కాంగ్రెస్ ఎంపీ పల్లం రాజు

కాంగ్రెస్ అభ్యర్థి పల్లం రాజు నామినేషన్ దాఖలు

కాకినాడ : కాకినాడ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి ఎంఎం.పల్లరంజాఉ మంగళవారం నామినేషన్ వేశారు. నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ఆర్ఒ జె.నివాస్‌కు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు తనకు మూడు సార్లు ఎంపీగా విజయాన్ని అందించారన్నారు. దాదాపు దశాబ్ద కాలం పాటు కేంద్ర మంత్రిగా దేశం, రాష్ట్రం, కాకినాడ పార్లమెంటు ప్రాంతం అభివృద్ధికి కృషి చేశానని తెలియజేశారు. తనను ఆశీర్వదించాలని కోరారు. తొలుత పల్లంరాజు ఇంటి నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆయన వెంట కనుమూరి బాపిరాజు, ఎన్నికల అబ్జర్వర్ చౌహన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలుకూరి పాండురంగారావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు దాట్ల గాంధీ రాజు, కాంగ్రెస్ నాయకులు మట్టపర్తి ప్రసాద్, తాళ్లూరు రాజు, బుర్రా పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం ఎంపీ స్థానానికి ఆరు నామినేషన్లు

అమలాపురం : అమలాపురం పార్లమెంటరీ స్థానానికి ఆరుగురు అభ్యర్థులు 8 నామ పత్రాలు దాఖలు చేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ తరపున భూసిం రమణమ్మ, వైసిపి తరుపున రాపాక వరప్రసాదరావు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎడ్ల రాజేష్, స్వతంత్ర అభ్యర్థులుగా ఇసుకపట్ల ఇమ్మానియేల్‌కుమార్, గుడే వెంకటేశ్వర్లు, బిఎస్‌పి నుంచి యాళ్ల దొరబాబ్లు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు.

గోపాలపురంలో నలుగురు నామినేషన్

గోపాలపురం : బిఎస్‌పి నుంచి సిర్రా భారత్, టిడిపి నుంచి మద్దిపాటి వెంకటరాజు, పెనుమాక వినోద్‌కుమారి, స్వతంత్ర అభ్యర్థిగా దొడ్డిగర్ల నాగార్జున నామినేషన్ దాఖలు చేశారని ఆర్ఒ శివజ్యోతి తెలిపారు.

రామచంద్రపురంలో ఆరుగురు..

రామచంద్రపురం : మంగళవారం రామచంద్రపురం నియోజకవర్గానికి మరో ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. బిఎస్‌పి నుంచి మాతా రాణి, బహుజన పార్టీ నుంచి మాతా మంగాదేవి, భారత చైతన్య యువజన పార్టీ నుంచి బర్ల వెంకటశ్రీనివాస్, బర్ల పార్వతి దేవి, కాంగ్రెస్ నుంచి కోట వరలక్ష్మి ఇండిపెండెంట్‌గా లంక ప్రవీణ్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకూ మొత్తం మొత్తం 15 మంది అభ్యర్థులు 20 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

అయితాబత్తుల సుభాషిణి నామినేషన్ దాఖలు

అమలాపురం : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అమలాపురం గడియార స్థంభం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లవంతెన వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సుభాషిణి నివాళులర్పించారు. అనంతరం ఆర్‌డివో కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్, చీకట్ల అబ్బాయి, కె.తాతాజీ, వంటెద్దు బాబి, దోనిపాటి విజయలక్ష్మి, కుడుపూడి శ్రీను తదితరులున్నారు.

అట్టహాసంగా నరసింహం నామినేషన్ దాఖలు

జగ్గంపేట : జగ్గంపేట నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా తోట నరసింహం మంగళవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. కిర్లంపూడి మండలం వీరవరం నరసింహం గ్రామం నుంచి ర్యాలీ నిర్వహించారు. రావులమ్మ తల్లి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాకినాడ వైసిపి ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్, తోట నరసింహం సతీమణి తోట వాణి, కుమారుడు రాంజీ పాల్గొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి శ్రీనివాసరావుకు అందజేశారు. అత్తులూరి నాగబాబు, ఒమ్మి రఘురాం, చల్లగల్ల దొరబాబు, రావుల గణేష్ రాజా, ఎస్ఎ.గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జనతా పార్టీ అభ్యర్థిగా పెద్దింశెట్టి నామినేషన్

కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగు జనతా పార్టీ అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు ఆర్ఒ కిషోర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు బి.విజయప్రసాద్, వాసిరెడ్డి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే మడిపల్లి రాజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

పిఠాపురంలో ర్యాలీగా వెళ్తున్న పవన్‌కళ్యాణ్

బిఎస్‌పి అభ్యర్థి నామినేషన్

నిడదవోలు : నిడదవోలు అసెంబ్లీ నియోజక వర్గానికి బిఎస్‌పి అభ్యర్థిగా జి.చైత్రసేన్ మంగళవారం నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్‌వి.రమణనాయక్‌కు నామినేషన్ పత్రాలు అందించారు.

రాజానగరంలో మూడు నామినేషన్లు

రాజానగరం : రాజానగరం నియోజకవర్గం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముండ్రు వెంకటశ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట ఆ పార్టీ ఎంపీ గిరుడు రుద్రరాజు ఉన్నారు. అలాగే భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా జక్కంపూడి సత్తిబాబు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా కుసుమే గాంధీ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కుర్రెళ్ళ గంగరాజు, అంకం గోపి ముప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో భవాని నామినేషన్

రాజమహేంద్రవరం : రాజమండ్రి సిటీ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా ఆదిరెడ్డి భవాని, ఆదిరెడ్డి శ్రీనివాస్ తరుపున ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, బిఎస్‌పి తరుపను పరమట సురేఖ, వైసిపి తరుపున భరత్‌రామ్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి, కమిషనర్ కె.దినేష్‌కుమార్‌కు వారు నామినేషన్ పత్రాలను అందించారు.

పిఠాపురంలో ముగ్గురు నామినేషన్

పిఠాపురం: మండల ప్రజా పరిష్యత్ కార్యాలయంలో మంగళవారం ముగ్గురు పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులుగా నామిషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ రామ సుందర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. జనసేన పార్టీ నుంచి పవన్ కళ్యాణ్ రెండు సెట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా మద్దూరి వీరబాబు, స్వతంత్ర అభ్యర్థిగా మొగలి లక్ష్మణమూర్తి నామినేషన్ పత్రాలు అందజేశారన్నారు. మొత్తంగా ఈ రోజు ముగ్గురు అభ్యర్థులు నామిషన్ వేశారన్నారు.

అమలాపురంలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అయితాబత్తుల సుబాషిణి

జగ్గంపేటలో నామినేషన్ వేసేందుకు భార్య, కుమారినితో కలిసి వెళ్తున్న తోట నరసింహం

రాజమండ్రిలో నామినేషన్ పత్రాలను అందిస్తున్న ఆదిరెడ్డి భవాని

నిడదవోలులో నామినేషన్ వేస్తున్న బిఎస్‌పి అభ్యర్థి చైత్రసేన్

రాజానగరంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ముండ్రు వెంకటశ్రీనివాస్